# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక: 02 | బుధవారం, 03 సెప్టెంబర్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


## వైఎస్సార్ స్ఫూర్తితోనే మా పాలన

అధికారంలో ఉన్నప్పుడు చాలామంది మిత్రులు వస్తారు

అధికారం మాయమైనప్పుడు మిత్రులు మాయమైపోతూ ఉంటారు

కానీ కేవీపీ.. చదువుకునే రోజుల నుంచి వైఎస్ మరణం వరకు తోడుగా ఉన్నారు

వైఎస్ ఆలోచనలు కేవీపీ కొనసాగిస్తున్నారు

దివంగత సీఎం వైఎస్సార్ స్మారక అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

02



## సీఎం రేవంత్‌కు హైకోర్టులో ఊరట

05

వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా



## నేర చరిత్ర ఉంటే నో ఎంట్రీ!

విదేశీయుల రీఎంట్రీపై కేంద్రం కఠిన వైఖరి..

వారి కోసం ప్రత్యేక నిర్బంధ శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం

సరిహద్దుల్లో అక్రమ వలసదారులను అడ్డుకోవాలని సూచన

పాక్, చైనా, అఫ్ఘనిస్థాన్ దేశస్థులకు కొన్ని ప్రాంతాల్లో ప్రవేశం బంద్

భారత్‌లో పనిచేసే విదేశీ ఉద్యోగులకు సైతం కొత్త షరతులు

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

దేశ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో గతంలో నేరాలకు పాల్పడి, దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న విదేశీయులు తిరిగి దేశంలోకి ప్రవేశించకుండా కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కొత్త ..మిగతా 2లో



## జూబ్లీహిల్స్ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్ల సమాచారం

సెప్టెంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదల

05

# కారు నుంచి కవిత ఔట్

## బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత బహిష్కరణ

పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నదని ఆగ్రహం

ఈ నేపథ్యంలోనే కేసీఆర్ సంచలన నిర్ణయం

కవిత తీరుపై గుర్రుగా ఉన్న గులాబీ బాస్

వివరణ కోరకుండానే కవితపై నిర్ణయం

భగ్గుమంటున్న జాగృతి నాయకులు



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సొంత కూతురు పైనే క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను బహిష్కరించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం అధికారికంగా నోట్ విడుదల చేసింది. కవిత గత కొంత కాలంగా సొంత పార్టీ నేతలపై విమర్శలు చేయడమే ఈ వేటుకు కారణమైంది. సొంత పార్టీ నేతలనే టార్గెట్ చేసిన కవితపై ప్రస్తుతం గులాబీ బాస్ గుర్రుగా ఉన్నారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్, ఆ పార్టీ నేతకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ..మిగతా 2లో

### ఎమ్మెల్సీ పదవికి రాజీనామా?

బీఆర్ఎస్ నుంచి కవితను సస్పెండ్ చేసిన అధినేత కేసీఆర్

ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే యోచనలో కవిత

బుధవారం భవిష్యత్ కార్యాచరణపై కీలక ప్రకటన

హరీశ్ రావు, జగదీశ్ రెడ్డిలకు వ్యతిరేకంగా కవిత మద్దతుదారుల నినాదాలు

కవితపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన బీఆర్ఎస్ మహిళా నేతలు

తెలంగాణ జాగృతి వేదికగా కొత్త ప్రయాణం సాగించే అవకాశం

02

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపండి

కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు తెలంగాణ సర్కార్ లేఖ

02

## మామ, అల్లుడి వాటా ఎంత?

సీబీఐ విచారణలో తేలుతుంది

అవినీతికి కూడా కేసీఆర్ బాధ్యత వహించాల్సిందే

కేసీఆర్ ఆజ్ఞ లేనిదే కుటుంబంలో చీమ కూడా కదలని పరిస్థితి

బీఆర్ఎస్, బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత?, అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత?, ఇతరుల వాటా ఎంత? అనేది సీబీఐ విచారణలో తేలుతుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాళేశ్వరంలో కర్త, కర్మ, క్రియ అని తానే అని చెప్పుకున్న కేసీఆర్.. అవినీతికి కూడా బాధ్యత వహించాల్సిందే అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత మాటలతో కాళేశ్వరంలో అవినీతి జరిగిందని స్పష్టంగా తెలిపోయిందన్నారు. కేసీఆర్ కుటుంబం దొంగల ముఠా అని.. వాటాల పంపకాల తేడాతోనే గులాబీ బాస్ కుటుంబంలో అంతర్గత కుమ్ములాట మొదలయిందన్నారు. కేసీఆర్ ఆజ్ఞ లేనిదే కుటుంబంలో చీమ ..మిగతా 2లో


## రాహుల్‌కు అర్థం కాదు

తన తల్లి హీరాబెన్‌పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలపై స్పందించిన ప్రధాని మోదీ

ఇది దేశంలోని కోట్లాది తల్లులకు జరిగిన అవమానమంటూ ఆవేదన

బీహార్ ర్యాలీలో ఘటన, కాంగ్రెస్, ఆర్జేడీపై మోదీ విమర్శలు

వ్యాఖ్యల ఘటనపై ఒకరి అరెస్ట్, రాహుల్ క్షమాపణ చెప్పాలన్న అమిత్ షా



**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

దివంగతురాలైన తన తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి బీహార్ లో కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావోద్వేగంతో స్పందించారు. అది కేవలం తన తల్లికి జరిగిన అవమానం కాదని, దేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులను కించపరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిర్వహించిన ఓ ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు బీజేపీ ఆరోపించింది. మంగళవారం నాడు బీహార్‌కు చెందిన సుమారు 20 లక్షల మంది మహిళలతో ..మిగతా 2లో

## కేసీఆర్, హరీశ్‌కు ఊరట

కాళేశ్వరం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు

కేసీఆర్, హరీశ్ పిటిషన్లపై విచారణ అక్టోబర్ 7కి వాయిదా

అప్పటి వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశం

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ..మిగతా 2లో





## కేసీఆర్‌కు ఏ పాపం తెలియదంటే నమ్మేదెవరు?

02

ప్రాజెక్టు అవినీతిలో కేసీఆర్ కుటుంబం మొత్తానికీ భాగం

విచారణలో కాంగ్రెస్ తాత్సారం వెనుక బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పందం

కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింతపై బీజేపీ ఎంపీ డీకే అరుణ స్పందన

# రాహుల్‌కు అర్థం కాదు

మొదటిపేజీ తరువాయి

వర్చువల్ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు పాల్గొన్న సభలో నా తల్లిని దూషించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి. బీహార్ ప్రజలు కూడా ఈ వ్యాఖ్యలతో బాధ పడ్డారని నాకు తెలుసు" అని అన్నారు. తన తల్లి పడిన కష్టాలను గుర్తుచేసుకుంటూ, "మా బట్టల కోసం ప్రతి పైసా కూడబెట్టింది. అనారోగ్యంతో ఉన్నా పనిచేసి కుటుంబాన్ని పోషించింది. దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. తల్లి స్థానం దేవుడి కంటే గొప్పది" అని మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. రాజకుటుంబాల్లో పుట్టిన రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్‌లకు ఒక పేద తల్లి పడిన బాధ, ఆమె కొడుకు చేసే పోరాటం అర్థం కావని విమర్శించారు. అధికారం కోసం స్వార్థంతో పనిచేస్తున్నారని, ప్రజలు తనను ఆశీర్వదించి ప్రధానిని చేస్తే కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. మోదీ తల్లిపై వ్యాఖ్యల పట్ల బీజేపీ నేతలు పాట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్, హరీశ్‌కు ఊరట

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాన్ని నిరోధించాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల కేసును దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. సీబీఐ దర్యాప్తునకు, జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికకు ఎలాంటి సంబంధం ఉండదని కూడా ఏజీ స్పష్టం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ పిటిషన్‌పై లోతైన విచారణ జరపాల్సి ఉందని అభిప్రాయపడింది. వెకేషన్ అనంతరం దీనిపై విచారణ చేపడతామని పేర్కొంటూ, తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు పిటిషనర్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో కేసీఆర్, హరీశ్ రావులకు తాత్కాలికంగా ఊరట లభించినట్లయింది.


# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపండి

- **కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు తెలంగాణ సర్కార్ లేఖ**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలు, ప్రత్యారోపణల యుద్ధం నడుస్తోంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా.. కేసును ప్రభుత్వం సీబీఐ విచారణకు అప్పగించింది. కమిషన్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ జరపాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. డీఎస్పీ యాక్ట్ సెక్షన్ 6 కింద రాష్ట్రం నుంచి కేంద్రానికి నోటిఫికేషన్ వెళ్లింది. రాష్ట్రంలో సీబీఐకి జనరల్ కన్సెంట్ ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్రం కూడా సెక్షన్ 5 కింద నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అప్పుడు సీబీఐ విచారణకు సంబంధించిన ప్రక్రియ మొదలు అవుతుంది. కేంద్రం కన్సెంట్ లేకుండా సీబీఐ విచారణ చేయదు. కేంద్రం సెక్షన్ 5 ప్రకారం.. ఎప్పుడు కన్సెంట్ ఇస్తుంది? ఇప్పుడు ప్రధాన అంశంగా మారింది. సీబీఐకి కేంద్రం అనుమతి ఇస్తే.. రాష్ట్రంలో ఏదో ఒకచోట కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. గతంలో మహదేవ్ పూర్ పోలీస్ స్టేషన్‌లో కాళేశ్వరం కూలినప్పుడు ఇచ్చిన పిటిషన్‌పై ఇప్పటికే కేసు నమోదు అయింది. అప్పట్లో ఇంజనీరింగ్ అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఆ కేసు ఆధారంగా విచారణ సాగుతుందా? లేదా కొత్తగా కేసు పెడతారా? అన్నది చూడాలి. సీబీఐ విచారణకు కేంద్ర హోం శాఖ అంగీకరిస్తే.. కాళేశ్వరం బ్యారేజీలపై దర్యాప్తు మరలా ప్రారంభం అవుతుంది. కాళేశ్వరంపై సీబీఐ కేసు నమోదు చేస్తే.. వెంటనే ఈడీ ఎంటర్ కావచ్చు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన అధికారులపై ఏసీబీ దాడులు నిర్వహించింది. ఆ దాడులలో వందల కోట్లు పట్టుబడ్డాయి. సీబీఐ సహా ఈడీ కూడా రంగంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. రానున్న రోజుల్లో ఈ కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. చూడాలి మరి కాళేశ్వరంపై ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో.

# నేర చరిత్ర ఉంటే నో ఎంట్రీ!




మొదటిపేజీ తరువాయి

మార్గదర్శకాలను విడుదల చేసింది. గతంలో భారత్‌కు వచ్చి గూఢచర్యం, ఉగ్రవాద కార్యకలాపాలు, హత్యలు, అత్యాచారాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడి దోషులుగా తేలిన విదేశీ పౌరులను గుర్తించి, వారిని మళ్లీ దేశంలోకి అడుగుపెట్టనీయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని హోంశాఖ స్పష్టం చేసింది. ఒకవేళ అలాంటి వారు దేశంలో ఎక్కడైనా కనిపిస్తే తక్షణమే అదుపులోకి తీసుకోవాలని సూచించింది. ఇందుకోసం ఇటీవల అమల్లోకి తెచ్చిన ఇమ్మిగ్రేషన్ ఫారినర్స్ చట్టం (2025) ప్రకారం ప్రత్యేక హోల్డింగ్ సెంటర్లు లేదా నిర్బంధ శిబిరాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. సరిహద్దుల వద్ద కూడా భద్రతను కట్టుదిట్టం చేయాలని హోంశాఖ ఆదేశించింది. అక్రమ వలసదారులు దేశంలోకి చొరబడకుండా నిరోధించేందుకు సరిహద్దు రక్షణ దళాలు, కోస్ట్ గార్డులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపింది. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్, చైనా, పాకిస్థాన్‌లలో జన్మించిన వారికి భారత్‌లోని కొన్ని సున్నితమైన సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించడంపై నిషేధం విధించింది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, లడఖ్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని ప్రదేశాలకు వారు వెళ్లకుండా చూడాలని పేర్కొంది. అంతేకాకుండా, భారత్‌లో ఉద్యోగం చేయడానికి సరైన వీసా ఉన్న విదేశీయులు సైతం స్థానిక అధికారుల అనుమతి లేకుండా విద్యుత్, నీరు, పెట్రోలియం వంటి కీలక రంగాల్లోని ప్రైవేటు సంస్థల్లో చేరకూడదని కొత్త షరతు విధించింది. పర్వతారోహణ వంటి కార్యక్రమాలు చేపట్టాలంటే కూడా తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది.

# వైఎస్సార్ స్ఫూర్తితోనే మా పాలన

- **అధికారంలో ఉన్నప్పుడు చాలామంది మిత్రులు వస్తారు**
- **అధికారం మాయమైనప్పుడు మిత్రులు మాయమైపోతూ ఉంటారు**
- **కానీ కేవీపీ.. చదువుకునే రోజుల నుంచి వైఎస్ మరణం వరకు తోడుగా ఉన్నారు**
- **వైఎస్ ఆలోచనలు కేవీపీ కొనసాగిస్తున్నారు**
- **దివంగత సీఎం వైఎస్సార్ స్మారక అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి**




**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి స్మారక అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. "అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్‌కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారు," అని కొనియాడారు సీఎం రేవంత్ రెడ్డి. "నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి," అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు. వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. "వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దే," అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, "ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం," అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. "రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలి," అని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, "నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం," అని హామీ ఇచ్చారు. "నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది," అని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# ఎమ్మెల్సీ పదవికి రాజీనామా?

- **ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే యోచనలో కవిత**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ అనూహ్య పరిణామం తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తన తదుపరి రాజకీయ ప్రయాణంపై ఆమె బుధవారం ఓ మీడియా సమావేశంలో కీలక ప్రకటన చేయనున్నారు. కవిత సస్పెన్షన్ వార్త తెలియగానే, హైదరాబాద్‌లోని ఆమె నివాసం వద్దకు మద్దతుదారులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఆమెకు సంఘీభావం తెలుపుతూ... బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు టి. హరీశ్ రావు, జగదీశ్ రెడ్డిలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ పరిణామం పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది. గత కొంతకాలంగా కవిత, పార్టీ వైఖరికి భిన్నంగా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను ఆమె బహిరంగంగా సమర్థించారు. అంతేకాకుండా, సింగరేణి కార్మిక సంఘం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నికను ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. తాను స్థాపించిన తెలంగాణ జాగృతి వేదికగా పలు నిరసన కార్యక్రమాలు చేపట్టడం వంటి పరిణామాలు సస్పెన్షన్‌కు దారితీసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందనేలా ఆమె వ్యాఖ్యలు ఉండడం బీఆర్ఎస్ అధిష్ఠానాన్ని ఇబ్బందికర వాతావరణంలోకి నెట్టింది. హరీశ్ రావు, సంతోష్ ల వల్లే కేసీఆర్ కు అవినీతి మరక అంటిందని కవిత వ్యాఖ్యానించడం తెలిసిందే. వాళ్లిద్దరి వల్లే కేసీఆర్ సీబీఐ ఎంక్వైరీ ఎదుర్కోవాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కేసీఆర్ మాత్రం కవిత పార్టీ లైన్ దాటిందన్న ఉద్దేశంతో సస్పెన్షన్ వేటు వేశారు. మరోవైపు, కవిత సస్పెన్షన్‌ను బీఆర్ఎస్ మహిళా నేతలు సమర్థించారు. కుమార్తె కంటే పార్టీయే గొప్పదని కేసీఆర్ నిరూపించారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. పార్టీ తనకు ఇచ్చిన ఎంపీ, ఎమ్మెల్సీ పదవులను మరిచిపోయి, పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా కవిత వ్యవహరించారని వారు విమర్శించారు. పార్టీకి ద్రోహం చేసిన వారిలో కవిత ఒకరిగా మిగిలిపోతారని మాజీ ఎమ్మెల్యే జి. సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తును కవిత స్వయంగా నాశనం చేసుకున్నారని ఆమె అన్నారు. రేపటి మీడియా సమావేశంలో కవిత ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కారు నుంచి కవిత ఔట్

మొదటిపేజీ తరువాయి

కవిత విమర్శలు చేస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ కలవబోతుందని షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ తర్వాత కవిత మొదట తండ్రికి లేఖ రాశారు. పార్టీ నేతలను ఉద్దేశించి.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ నేత జగదీష్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాజాగా అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన కవిత.. సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై సంచలన ఆరోపణలు చేశారు. కొంతకాలంగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్న కవితపై అధిష్టానం చర్యలు తీసుకుంది.

**కవిత ఎపిసోడ్‌లో కీలక అంశాలు:**

ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ తర్వాత మొదట తండ్రికి లేఖ రాసిన కవిత

మే 22న కవిత అమెరికా పర్యటనలో ఉండగా బయటకు వచ్చిన లేఖ

మే 23న అమెరికా నుంచి వచ్చిన కవిత, అదే రోజు పార్టీ నేతలను ఉద్దేశించి కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు

మే 25న చిట్ చాట్‌లో కేటీఆర్, హరీష్ రావుపై పరోక్షంగా విమర్శలు

ఆగస్టు 3న పార్టీ సీనియర్ నేత జగదీష్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు, జగదీష్ రెడ్డి వైపే ఉన్న పార్టీ అధిష్టానం

సెప్టెంబర్ 1 అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన కవిత, అదే రోజు పార్టీ సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కవిత

సెప్టెంబర్ 2న బీఆర్ఎస్ సంచలన నిర్ణయం, పార్టీ నుంచి కవిత బహిష్కరణ

# కేసీఆర్‌కు ఏ పాపం తెలియదంటే నమ్మేదెవరు?

- **కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింతపై బీజేపీ ఎంపీ డీకే అరుణ స్పందన**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తన తండ్రి కేసీఆర్‌కు ఏ పాపం తెలియదంటూ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను ప్రజలు నమ్మబోరని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబ సభ్యులందరికీ భాగం ఉందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించడంపై స్పందించిన ఆమె, కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ, "ఏ రాజకీయ లబ్ధి కోసం కవిత గారు ఆ డైలాగులు కొట్టారో అర్థం కావడం లేదు. కాళేశ్వరం డిజైన్ చేసింది నేనే అని కేసీఆరే స్వయంగా చెప్పారు. ఇప్పుడు కేసు విచారణకు వచ్చేసరికి ఆయనకు ఏ పాపం తెలియదంటే ప్రజలు ముక్కున వేలేసుకుంటారు తప్ప నమ్మరు" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసు విచారణలో కావాలనే తాత్సారం చేసిందని డీకే అరుణ ఆరోపించారు. "అధికారంలోకి రాగానే సీబీఐకి అప్పగిస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇన్నాళ్లూ కమిటీలు, నివేదికల పేరుతో కాలయాపన చేసింది. ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందంలా కనిపిస్తోంది. బీఆర్ఎస్‌ను కాపాడేందుకే కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నట్లుంది," అని ఆమె విమర్శించారు. నివేదికలో ఏముందో కూడా బయటపెట్టకుండా, అర్ధరాత్రి అసెంబ్లీలో చర్చ పెట్టి సీబీఐకి అప్పగించారని దుయ్యబట్టారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని బీజేపీ మొదటి నుంచి డిమాండ్ చేస్తోందని ఆమె గుర్తుచేశారు. "కాంగ్రెస్ తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది. ఏదో చేద్దామనుకుని, చివరికి ఏమీ చేయలేక చేతులెత్తేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ విచారణకు పూర్తిగా సహకరించాలి" అని డీకే అరుణ డిమాండ్ చేశారు.

# మామ, అల్లుడి వాటా ఎంత?

మొదటిపేజీ తరువాయి

కూడా కదలని పరిస్థితి అని మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. గాంధీభవన్‌లో మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. 'కల్వకుంట్ల కవిత పాత్రతో కేసీఆర్ కుటుంబం కొత్త నాటకానికి తెరదేశారు. కేసీఆర్ కుటుంబం దొంగల ముఠా. వాటాల పంపకాల తేడాతోనే ఆ కుటుంబంలో అంతర్గత కుమ్ములాట మొదలైంది. కవిత రూపంలో కేసీఆర్‌ను రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. కవిత చిలక పలుకులు పలుకుతున్నారు. కేసీఆర్ ఆజ్ఞ లేనిదే ఆ కుటుంబంలో చీమ కూడా కదలని పరిస్థితి. కవిత చెప్పిన మాటలు నిజమైతే.. ఆరోజు హరీష్ రావుపై చర్యలు ఎందుకు తీసుకోలేదు. కాళేశ్వరం అవినీతి మీద పీసీ ఘోష్ గారు పరిపూర్ణంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీశారు. సమగ్ర విచారణ జరిపి కేసీఆర్, హరీష్ రావులను దోషులుగా తేల్చారు. పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చర్చ అనంతరం సీబీఐకి అప్ప జెప్పడం జరిగింది. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం మారిందని బీజేపీ నేతలు అనేక సార్లు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాదర్శకత్వంగా పనిచేస్తుంటే.. బీఆర్ఎస్, బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాపలను వెలుగుతీస్తూ ప్రక్షాళన చేస్తుంటే బీజేపీ ఆ పార్టీ తరపున వకాల్తా పుచ్చుకుంటోంది' అని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. 'కాళేశ్వరంలో కర్త, కర్మ, క్రియ అని తానే అని చెప్పుకున్న కేసీఆర్.. అవినీతికి కూడా బాధ్యత వహించాల్సిందే. ఎమ్మెల్సీ కవిత మాటలతో కాళేశ్వరంలో అవినీతి జరిగిందని తేలిపోయింది. కాళేశ్వరం అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత?, అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత?, ఇతరుల వాటా ఎంత? అనేది సీబీఐ విచారణలో తేలుతుంది. బీఆర్ఎస్ మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. కేసీఆర్ బాధ్యతాయుతంగా ఎందుకు చర్యలు తీసుకోలేదు. అప్పుడే కవిత ఎందుకు మాట్లాడలేదు?. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కవిత అన్నారు, ఆ దెయ్యాలు ఎవరో ఆమె చెప్పాలి. మొన్నటి వరకు కేటీఆర్ మీద ఆరోపణలు చేసిన కవిత అస్త్రాన్ని హరీశ్ రావుపై మరల్చడం వెనక ఆంతర్యం? ఏంటి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు రండి.. కాళేశ్వరం బంతి సీబీఐ కోర్టులోకి వచ్చింది, నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉంది. చెట్లు అమ్ముకునే శాఖ ఇస్తే వందల కోట్లు దోచుకున్న పరిస్థితి. భూముల అమ్మకాల పేరిట, అప్పనంగా ప్రభుత్వ భూములను లాక్కున్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని రకాలుగా ఖజానాను కొల్లగొట్టిన ఘనత కేసీఆర్ కుటుంబందే. కాళేశ్వరంలో నాణ్యత లోపం, ఇరిగేషన్ అధికారులు మాటలు లెక్కచేయకుండా అన్ని తానై కేసీఆర్ వ్యవహరించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని నిర్ధారించిన జస్టిష్ ఘోష్ కమిటీ.. కేసీఆర్, హరీశ్ రావుతో సహా పలువురిని తప్పుపట్టింది. ఇప్పుడు సీబీఐ విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు. 'ఒకవేళ వేగవంతంగా విచారణ చేయకుండా సాగదీస్తే.. ఇప్పటికే పలుమార్లు అవగాహన కుదుర్చుకున్న బీజేపీ, బీఆర్ఎస్ మరోసారి కూడబలుకున్నాయని నిరూపితమవుతుంది. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం హరీశ్‌రావు చేశారు. కాళేశ్వరం అవినీతిలో హరీశ్ రావుతో పాటు కేటీఆర్, కవిత, అప్పటి కొంతమంది ఎమ్మెల్యేల పాత్ర ఉంది. కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంది కాబట్టే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకి సంబంధించి బిల్లులను తీసుకొచ్చాం. బీజేపీ ముస్లింలను బూచీగా చూపి బీసీల నోటి కాడ ముద్ద లాగేస్తోంది. భావోద్వేగాలను రెచ్చగొట్టే బీజేపీ చివరికి బీసీ బిల్లును కూడా ముస్లింలకు రిజర్వేషన్లు వద్దంటూ బిల్లును అడ్డుకోవాలని చూస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం అఖిల పక్షంతో కలిసి గవర్నర్ దగ్గరకి వెళితే బీజేపీ ఎమ్మెల్యేలు మొఖం చాటేశారు. తెలంగాణ ప్రజలు ఆలోచించాలి.. బీసీ రిజర్వేషన్ల ఎవరు అడ్డుపడుతున్నారని. బీజేపీ నేతలకు బీసీ నాయకులు అని చెప్పుకునే అర్హత లేదు. కాంగ్రెస్ వెంటపడడానికి తహతహలాడుతున్నారు. రేవంత్ రెడ్డికి ఎవరిని వెనకోసుకోచ్చే పని లేదు. కొన్ని సందర్భాల్లో సీబీఐపై ఆరోపణలు చేసిన మాట వాస్తవం. కానీ కాళేశ్వరం దొంగలకు శిక్ష వేసే అవకాశం వచ్చింది. బీజేపీ నేతలు చిత్త శుద్ధి చాటుకోవాలి' అని మహేశ్ కుమార్ గౌడ్ కోరారు.

# రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా

## బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్








**వికారాబాద్, సెప్టెంబర్ 2(ప్రజా స్వరం) :**
కాళేశ్వరం ప్రాజెక్టు పైన, కేసిఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు మంగళ వారం నల్ల వస్త్రాలు ధరించి బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్, పార్టీ నాయకులతో కలిసి ఘోష్ కమిషన్ కాదు ఘోస్ట్ కమిషన్ అనే ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ వికారాబాద్ పట్టణంలోని తన నివాసం నుండి బయలుదేరిన వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ భజన చేస్తూ, స్వయంగా తానే తబలా వాయిస్తూ ప్రజల కష్టాలు పట్టించుకునేలా, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించేలా ఈ ప్రభుత్వానికి మేలుకొలుపాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకుంటూ బీజేఆర్ చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ చౌరస్తా వరకు కాలినడకన వెళ్లి నిరసన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించే తెలివి ఈ ప్రభుత్వానికి ఐవ్వాలని ఆ గణనాథుడిని సవినయంగా వేడుకున్నారు. రాష్ట్రాన్ని బాగు చేసిన కేసీఆర్ మీద కుట్రలు మాని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు.

**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామీకం**
కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ఆపాలని పరిగి పట్టణంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డినీ అప్రజాస్వామీకంగా అరెస్టు చేసి చనుగోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించడంతో పార్టీ నాయకులతో అక్కడికి చేరుకుని మహేష్ రెడ్డి కు మద్దతుగా వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నిలిచారు.

# కాళేశ్వరంపై ప్రజా క్షేత్రంలోనే తెలుసుకుంటాం

## పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 2 (ప్రజా స్వరం):**
ప్రాజెక్టు పైన, మాజీ సీఎం కేసీఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుర్మార్గమైన ఆరోపణలకు నిరసనగా పరిగి నియోజకవర్గం బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగిలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణను సస్యశ్యామలంగా మార్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రను ప్రజాక్షేత్రంలో బహిర్గతం చేస్తాం అని అన్నారు. శాంతియుతాంగం నిరసన తెలిపే దిశగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అడుగులు వేస్తుంటే నివాసం దగ్గర దౌర్జన్యంగా పోలీసులు అరెస్ట్ చేసి మన్నెగూడ పోలీసు స్టేషన్ కి తరలించడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు పై, కెసిఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం పరిగి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ధర్నా చేస్తున్న వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ని అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి మన్నెగూడ పోలీస్ స్టేషన్కు తరలించారు. మీ అక్రమ అరెస్టులకు భయపడేది లేదు.. బెదిరేది లేదు అని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు.

# గ్రామ పంచాయతీ తుది ఓటర్ల జాబితా సిద్ధం

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, సెప్టెంబర్ 02, (ప్రజా స్వరం) :**
గ్రామపంచాయతీ తుది ఓటర్ల జాబితా సిద్ధం తుది పబ్లికేషన్ వెల్లడించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఓటర్ల తుది జాబితా ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా జిల్లాలోని వార్డులలో గ్రామ పంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. తుది ఓటర్ జాబితా ఈరోజు సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో 21 మండలాలలోని 492 గ్రామ పంచాయతీలలో 4220 వార్డులకు గాను 4220 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా ఓటర్లు 2,71,787 ఉండగా పురుషులు 2,51,532 ఇతరులు 8 మొత్తంగా 5,23,327 ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు.





# వైఎస్ రాజశేఖర్ రెడ్డి లేని లోటు తీరనిది

- **మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్**

**శామీర్ పేట సెప్టెంబర్ 2(ప్రజాస్వరం) :**
మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో వై ఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అద్వర్యంలో మంగళవారం ముడుచింతలపల్లి మండలకేంద్రంలో వై ఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ,ఫీజు రీఎంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణామాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత వైస్సార్ అని కొనియాడారు. సమకాలీన రాజకీయాల్లో వైఎస్ఆర్ లేని లోటు తీరనిదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ నాయకులు తూము వేణుగోపాల్ రావు, గుర్రం బస్వరెడ్డి, బండి జగన్నాథం, జెర్రిపోతుల నర్సింహులు, మల్లేష్ యాదవ్, కోమ్రయ యాదవ్, బండి రవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలేశ్వరంపై బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

- **కాంగ్రెస్ డైవర్షన్ డ్రామాలు ఆడుతోంది**
- **హామీలు అమలు చేయడం చేతగాక బురద జల్లే ప్రయత్నం**
- **పీసీ ఘోష్ రిపోర్ట్ పిసిసి రిపోర్టు**
- **అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి**




**తాండూరు, సెప్టెంబర్ 2(ప్రజా స్వరం) :**
సిబిఐ అంటే కాంగ్రెస్ బిజెపి రెండు పార్టీలు అని, ఈ రెండు పార్టీలు కలిసి కాళేశ్వరం పై కుట్రలు చేస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి పంజుగుల అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన మాజీ సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు..పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ డైవర్షన్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడం చేతగాక బురద జల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ రిపోర్ట్ పిసిసి రిపోర్టు మాదిరిగా ఉందని అన్నారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్గా రేవంత్ రెడ్డి మారాడని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, శోభారాణి, శకుంతల, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, రామలింగా రెడ్డి, రమేష్, సలీం, వరాల శ్రీనివాస్ రెడ్డి, ముక్తార నాజ్, జనార్దన్ రెడ్డి, పాండురంగ రెడ్డి, అనంతయ్య, ఇర్షద, చందు ముదిరాజ్, ముస్తఫా, వెంకటయ్య, వడ్డే రాములు, కృష్ణ, మానసనపల్లి రవి, చంద్ర శేఖర్ గౌడ్, బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు.

# పునరుద్ధరణ పనులను పరిశీలించిన ఎస్పీ

**మెదక్, సెప్టెంబర్ 02 (ప్రజా స్వరం) :**
హవేలీ ఘనపూర్ మండలం పోచారం డ్యామ్ వద్ద బ్రిడ్జ్ సమీపంలోని రహదారి వరద నీటి ఉధృతికి కొట్టుకుపోవడం వలన జరుగుతున్న పునరుద్ధరణ పనులను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అక్కడ ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, ప్రజల రక్షణకు చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. స్థానిక అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని, వర్షాకాలం దృష్ట్యా ఎలాంటి అప్రమత్తత లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలు అనవసరంగా ఆ ప్రాంతంలో రాకపోకలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, హవెళి ఘనపూర్ ఎస్ఐ నరేష్ సిబ్బంది ఉన్నారు.





# వైఎస్సార్ వర్ధంతి

**మెదక్, సెప్టెంబర్ 03(ప్రజాస్వరం) :**
మాసాయిపేట మండల కేంద్రంలో మంగళవారం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి సొసైటీ డైరెక్టర్ ఊదండపురం నర్సింలు మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్ గ్రామ అధ్యక్షుడు గుండారం శీను పట్నం శివరాములు దశరథ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**జవహర్ నగర్ సెప్టెంబర్ 2, (ప్రజాస్వరం) :**
కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడ్డాడు అంటూ బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై సిబిఐ విచారణకు ఆదేశించడానికి నిరసిస్తూ బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేపట్టాలని పేరు మేరకు మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నిరసన చేపట్టి అనంతరం దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేందుకు కెసిఆర్ కాలేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేపట్టారని కాలేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు, తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ప్రాజెక్టుపై ప్రభుత్వం కుట్రలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు సూచనలు మేరకే మోడీతో కలిసి ఈ రకమైన కుట్రకు తెర లేపారని వారు మండపడ్డారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య, జిట్ట శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి నాయకులు రాజశేఖర్, ప్రసాద్ గౌడ్, మేకల భార్గవ్, పిన్నోజు సుధాకర్ చారి, బండి నవీన్ గౌడ్, భాస్కర్, నరసింహ, కాశీం, ఎల్ల స్వామి పరుశురాం, సిద్ధులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**మెదక్ సెప్టెంబర్ 02 (ప్రజా స్వరం) :**
విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని పంచముఖి గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి కి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం నిర్వహించడం శుభపరిమాణమని అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని అన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని పట్టణాల్లో, గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గణేష్ మండలి సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువ తో సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, మాయ. మల్లేశం, నాయకులు జీవన్ రావు, లింగారెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మండలి సభ్యులు తదితరులు ఉన్నారు.



# జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కళారూపాలు ఉండాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్, సెప్టెంబర్ 2(ప్రజా స్వరం ) :**
ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథి లో పనిచేస్తున్న గారెపాక బిక్షపతి, చింతల స్వప్న లు రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇరువురికి జిల్లా పౌర సంబంధాల అధికారి ఆకుల చెన్నమ్మ, సిబ్బందితోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంతోపాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత ఆరోగ్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధులు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకోవడానికి కళారూపాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. బదిలీపై వెళ్తున్న కళాకారులు ఆయా జిల్లాలో తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, సాంస్కృతి కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.



# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మన్యం జిల్లా , సెప్టెంబర్ 2 (ప్రజా స్వరం ) :**
కురుపాం నియోజకవర్గంలో, జియ్యమ్మవలస మండలము డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా జీవన మండల కేంద్రంలో మరియు పెద్దమెరంగి జంక్షన్ లో కేక్ కట్ చేసి , చిన్నమేరింగి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఫ్రూట్స్ పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహణ కమిటీ కార్యదర్శులు వాన ఉపేంద్ర , పెంట శంకర్రావు, మండల అధ్యక్షులు శివకుమార్ ,ఐటి కోఆర్డినేటర్ ఎల్ రంజిత్ కుమార్ మండల జనసేన నాయకులు రిషివర్ధన్, వైకుంఠ రావు, వెంకీ, సత్య ,శ్రీను,సుధ,ప్రతాప్ ,రాజు, శంకర్, మరియు జనసేన నాయకులు జనసైనికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ఆర్

- **జవహర్ నగర్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ భాస్కరరావు**

**జవహర్‌నగర్, సెప్టెంబర్ 2, (ప్రజాస్వరం ):**
మహానేత స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పసుపులేటి వీరభాస్కరరావు ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని నేటికీ ఆ పథకాలతో ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు డాక్టర్ గడ్డం శ్రీనివాస్,ఎస్సీ సెల్ కన్వీనర్ మొగిలిపాక వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవేందర్, రెడ్డి, రాజు గౌడ్ ,ఓబీసీ సెల్ జనరల్ సెక్రెటరీ శ్రీ రేగోటి సురేష్ పద్మశాలి, బండి కృష్ణ గౌడ్, ఏ నరసింహ ముదిరాజ్, వెంకటేష్, శ్రీనివాసులు, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# కాళేశ్వరం కుట్ర కక్షపూరిత చర్య

- బనకచర్లకు నీళ్లు ఆంధ్రకు ఇచ్చేందుకే కాంగ్రెస్ తాపత్రయం
- ఘోష్ కమిటీ అనేది ఒక ట్రాష్
- ఎవరు తప్పు చేసిన చర్యలు తప్పవు
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్, సెప్టెంబర్ 02 (ప్రజా స్వరం) :

కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత చర్యలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాళేశ్వరం పై ఏదైతే కుట్ర జరుగుతుంతో అది కావాలనే కాంగ్రెస్ నాయకులు, సీఎం రేవంత్ కావాలనే చేస్తున్నారని అన్నారు. ఘోష్ కమిటీ అనేది ఒక ట్రాష్ అని మేము ఏది అయితే చెప్పామో అది నిజమైందని, సత్యమే గెలిచిందని అన్నారు. ఘోష్ కమిటీ నివేదికను న్యాయస్థానమే తప్పు పట్టిందని, దీని ఆధారంగా కేసీఆర్, హరీష్ రావు పైన ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కుట్రలను చేయిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బానక చర్ల కు నీళ్లు తీసుకువెళ్లేందుకు ఆంధ్ర వాళ్ళతో కలసి కాళేశ్వరంపై కుట్ర చేసి మేడిగడ్డ సాకుగా చూపెట్టి బానక చర్ల కు నీళ్లు తీసుకెళ్లి తెలంగాణ ను ఎడారి చేయడం కోసమే కాంగ్రెస్ కుట్ర చేస్తుందని అన్నారు. ఈ కుట్ర తిప్పి కొట్టడానికి తగిన ఆధారాలను ఘోష్ కమిటీ ముందు పెట్టీ తమ వాదనలను వినిపించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనల్లో న్యాయం లేదని, ఏదైతే మేము చెప్పామో ఆ ఆలోచన కు అనుగుణంగానే హైకోర్టు సమర్థిస్తూ స్టే తీర్పు ఇచ్చిందని అన్నారు. ఈ తీర్పు ను స్వాగతిస్తున్నామని అన్నారు. భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన వాటన్నింటినీ కూడా చేధిస్తూ తెలంగాణ ప్రజలను ఉంటామని అన్నారు. ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్ పై మాట్లాడుతూ, అంతర్గతంగా చర్చించాల్సిన విషయాలను, బహిరంగంగా లేఖ రూపంలో కేసీఆర్ కి అందజేసిన ఎమ్మెల్సీ కవిత అప్పటి నుంచి ఇప్పటి వరకూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ఉన్నారని, క్రమశిక్షణ తప్పారని అన్నారు. అందుకే కేసీఆర్ తన బిడ్డ అని కూడా చూడకుండా పార్టీ క్రమశిక్షణ తప్పిన ఆమెను సస్పెండ్ చేశారని, దీనిని అందరం స్వాగతిస్తున్నామని చెప్పారు. పార్టీ క్రమశిక్షణ తప్పితే చర్యలు తప్పవని కేసీఆర్ సందేశాన్ని పంపించారని అన్నారు. 25 సంవత్సరాలుగా పార్టీని ఏర్పాటు చేసి, పోరాటం చేసి, గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంచి, పార్టీ శ్రేణులందరినీ కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్న కేసీఆర్ లక్ష్యాలను సాధించేందుకు అందరం అండగా నిలుస్తామని, పార్టీ పరంగా తెలంగాణ ప్రజలను ఆదుకుంటామని స్పష్టం చేశారు

# ప్రకృతి వ్యవసాయం జిల్లా స్థాయి సమావేశం

- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

మన్యం జిల్లా, (ప్రజాస్వరం) :

పార్వతీపురం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా స్థాయి సమన్వయ సమావేశం వ్యవసాయ శాఖ, వెట్నరీ, ఆర్టికల్చర్, డిఆర్డిఏ, డ్వామా, ఆరోగ్యం పోషణ వివిధ శాఖలతో అధికారులతో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్తమ రైతులు వారి అనుభవాలు అన్ని శాఖలు అధికారులతో సమావేశంలో వారు పండించిన పంటలు సాగు వివరాలు, ప్రకృతి వ్యవసాయం చేయటం వలన లాభాలు, నిరంతరం ఆదాయం గూర్చి చర్చించటం జరిగింది. అలాగే అందరూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని కలెక్టర్ చెప్పటం జరిగింది. మానవ మనుగడ సాగాలంటే ప్రకృతి వ్యవసాయం జీవనాదారమని అయన అన్నారు. అలాగే మోడల్స్ వేసిన ఉత్తమ రైతులు వై.శ్రీరాములు, శెట్టి భుజంగ రావు, రోజారమణిలకు సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో డిఏఓ డా. రాబర్ట్ పాల్, వివిధ శాఖల అధికారులు, రిజనల్ టెక్నికల్ లీడ్ కె. ప్రకాష్ ఆర్టిఓ జి.హేమసుందర్, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు మూడడ్ల శ్రావణ్ కుమార్ నాయుడు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.





# గుర్రపు డెక్కకు కళ్లెం..!

- చిన్నయ్య వలస రైతులకు అండగా కదిలిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి
- తోటపల్లి ప్రధాన కాలువలో గుర్రపు డెక్క తొలగింపు

మన్యం జిల్లా, సెప్టెంబర్ 2 (ప్రజాస్వరం) :

సీతానగరం మండలం చిన్నయ్య వలస గ్రామానికి చెందిన రైతుల కోరిక మేరకు ఉత్తరాంధ్ర చెరువు పరిరక్షణ సమితి తోటపల్లి కాలువలోని పేరుకుపోయిన గుర్రపు డెక్కన్ తొలగించే కార్యక్రమాన్ని చేపట్టింది. మంగళవారం ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు, అధ్యక్షులు భారత్ ఆనంద్ స్వామీజీ, రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, కార్యదర్శి సవరపు రామారావు మాస్టారు ముఖ్య సలహాదారు జగన్నాథ్ ప్రసాద్ రాయిగురు, ట్రెజరర్ బలగ శంకర్రావు, సమితి కార్యవర్గ సభ్యులు నల్ల బలరాం, సెల్లారపు వెంకట్ నాయుడు, వెంకటరమణ తదితరులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్, వైస్ సర్పంచ్ రాము నాయుడు ఆధ్వర్యంలో రైతులతో కలిసి తోటపల్లి కాలువ నుండి పొలాలకు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్కును తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం సీతానగరం మండలం చిన్నయ్యవలస గ్రామంలోని చెరువులను పరిశీలించి రైతులతో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ పొలాలకు తోటపల్లి కాలువ నుండి వచ్చే నీటికి గుర్రపు డెక్క అడ్డంగా ఉండటం వలన ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తారన్నారు. గుర్రపు డెక్క తొలగింపుకు సహాయాన్ని కోరారన్నారు. దీంతో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులతో హాజరై కాలువలోని గుర్రపుడెక్కను తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ముందుకు వచ్చి ఇటువంటి చర్యలు చేపట్టాలని కృష్ణమూర్తి నాయుడు కోరారు. ఆ మేరకు రైతులు అధికారులపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలు రైతులు, ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఐటిఐకి సొంత భవనం ఏర్పాటు చేయాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్ డిమాండ్

మన్యం జిల్లా, సెప్టెంబర్ 2 (ప్రజాస్వరం) :



రాష్ట్రస్థాయి ప్రజా ప్రతినిధులు సాలూరు నియోజకవర్గం లో ఉన్నప్పటికీ ఇప్పటివరకు మోక్షం కానీ ప్రభుత్వ ఐటిఐ కళాశాల. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్ మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గంలో ఉన్న ప్రజా ప్రతినిధులు పదవుల కోసం ఆరాటం తప్ప, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం ఎక్కడ కనిపించలేదు అన్నారు.ఐటీఐ అంటే ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఇది భారతదేశంలో 10వ తరగతి లేదా 12వ తరగతి తర్వాత అందించే ఒక వృత్తి విద్యా కార్యక్రమం అని అన్నారు .ఇది వివిధ సాంకేతిక మరియు నైపుణ్యం కలిగిన రంగాలలో (ట్రేడ్‌లలో) శిక్షణ ఇస్తుంది అని తెలియజేశారు. ఈ కోర్సులు ఎలక్ట్రీషియన్, వెల్డర్, ఫిట్టర్ వంటి వృత్తులలో ఉద్యోగం పొందడానికి అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలను అందిస్తాయి.

**ఐటీఐ గురించి ముఖ్య విషయాలు, పనితీరు:**

ఐటిఐ లు విద్యార్థులకు నిర్దిష్ట సాంకేతిక నైపుణ్యాలను నేర్పించి, వారిని వృత్తిపరమైన కార్మికులుగా తయారుచేస్తాయి. వీరు పరిశ్రమలకు ఎంతో ముఖ్యం

కోర్సుల వ్యవధి :

కొన్ని కోర్సులు ఆరు నెలల నుండి రెండేళ్ల వరకు ఉండవచ్చు.

**అర్హత :**

8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్హత ఉన్న విద్యార్థులు ఐటీఐ కోర్సులలో చేరవచ్చు.

**ప్రధాన కోర్సులు:**

ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, కోప, ఆర్ ఏ సి ,డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్ వంటివి కొన్ని ఉదాహరణలు

**ప్రభుత్వ ఆమోదం:**

ఈ కోర్సులు భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తాయి అని అన్నారు.

**సర్టిఫికేషన్ :**

శిక్షణ పూర్తయిన తర్వాత, అభ్యర్థులు ఆల్ ఇండియా ట్రేడ్ టెస్ట్ ( ఏఐటిటి) రాసి, అర్హత సాధిస్తే నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ ....అందుకుంటారు. తదుపరి పరిశ్రమంలో అప్రెంటిస్ గా వన్ ఇయర్ శిక్షణ పొంది ప్రభుత్వం వారిచే ,( ఎన్ ఎ సి )సర్టిఫికెట్ పొందుతారు.. ఇలా శిక్షణ పొందిన తర్వాత రైల్వే డాకి యార్డ్ షిప్ యార్డ్.. ఎయిర్ క్రాఫ్ట్ వంటి పెద్ద సంస్థల్లో ఉద్యోగం పొందుతారు.. ఇంత పెద్ద స్థాయికి తీసుకు వెళ్ళవలసిన ప్రభుత్వాలు విద్యార్థులకు కూర్చోవడానికి కనీస సౌకర్యాలు కూడా లేవని మండిపడ్డారు. సంపూర్ణ బిల్డింగ్ లేక పరీక్షల సమయంలో విద్యార్థులు ఇంకో జిల్లాకు వెళ్లి రాసుకోవలసిన దుస్థితి ఉందని మండిపడ్డారు.ప్రభుత్వ పెద్దలు ఇదిగో అదిగో పూర్తవుతుందని మాటలే చెప్తున్నారు కానీ ఆచరణ ఎక్కడ కనిపించలేదు అన్నారు. విద్యార్థులపై సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సొంత భావన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల త్వరలో మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# గిరిజన ఆశ్రమాలలో సమస్యల పరిష్కారించండి

## గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పళ్ళ సురేష్



మన్యం జిల్లా, సెప్టెంబర్ 2 (ప్రజాస్వరం) :

పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో ఉన్న పార్వతీపురం మండలం రావికోన గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తాగడానికి మంచి నీటి సదుపాయం కల్పించాలని, విజయనగరం ఉమ్మడి జిల్లా మెంటాడ మండలం ఆండ్ర గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ బాలురు వసతి గృహంలో విద్యార్థులు చదువుకోవడానికి తరగతి గదులు లేక వసతి గృహాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అదనపు భవనాలు ఏర్పాటు చేయాలని పలు విద్యార్థుల సమస్యలు వసతి గృహాల సమస్యలు తరుచూ వినిపిస్తున్నాయి. సమస్యలు పరిష్కారం చేయాలని పార్వతీపురం ఐటిడిఏ ఏపీవో పి. మురళీధర్ గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ వినతి పత్రం అందజేశారు.



# భారతీయ జనతా పార్టీలో చేరిన కొప్పులపల్లి యువకులు

మెదక్, సెప్టెంబర్03 (ప్రజాస్వరం)

గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి యువత భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని జిల్లా అధ్యక్షులు వాల్దాస్ వాళ్ళ మల్లేష్ గౌడ్ అన్నారు. మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన 25 మంది యువకులు బిజెపిలో చేరారు. వారిని జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొలుగు నాగేందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పాపన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ కుటుంబం అష్ట దిగ్బంధనంలో ఉంది : ఎమ్మెల్యే వేముల వీరేశం



హైదరాబాద్, ప్రజాస్వరం:

కేసీఆర్ కుటుంబం అష్ట దిగ్బంధనంలో ఉందని, వారు భయంతో కోర్టులకు పరుగులు పెడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. అపర మేధావి అయిన కేసీఆర్ విచారణకు ఎందుకు భయపడుతున్నారని, అవినీతి జరగలేదని కేసీఆర్ భావిస్తే అసెంబ్లీకి ఎందుకు రాలేదని, ఆయన మోహం చాటేయడంతోనే ఆయన అవినీతికి పాల్పడినట్లుగా అర్థం అవుతోందని వీరేశం అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా సెంటర్‌లో మీడియాతో వేముల వీరేశం మాట్లాడుతూ కేసీఆర్ నేరం చేయకపోతే విచారణ సంస్థలకు ఎందుకు జంకుతున్నారని అన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.12 వేల కోట్ల ఖర్చు చేసిన తర్వాత రద్దు చేసి కాళేశ్వరం తీసుకువచ్చారని, పీసీ ఘోష్ కమిషన్ నివేదికను చెత్త బుట్టలో వేయాలని, సీబీఐ విచారణను ఆపాలని కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని వీరేశం ఆరోపించారు. కాళేశ్వరంపైన అత్యంత పారదర్శకంగా అసెంబ్లీలో చర్చ జరిగిందని, బీఆర్ఎస్ పార్టీకి రూ.వెయ్యి కోట్ల డిపాజిట్లు, వేల కోట్ల అవినీతి డబ్బు ఉందని, పంపకాల్లోనే పంచాయితీ వచ్చిందని ఆయన ఆరోపించారు. కోర్టు ఇచ్చింది బ్రేక్ మాత్రమే కేసీఆర్ నేరాలకు ప్రజలు ఎప్పుడో తీర్పు ఇచ్చారని తెలిపారు. సీబీఐ విచారణ ఇంకా ప్రారంభం కాకుండానే కాళేశ్వరంలో అవినీతి జరిగిందని కవిత తేల్చి చెప్పిందని, హరీష్‌రావు, సంతోష్ రావు అవినీతి చేశారని కవిత మొదటి సాక్ష్యం చెప్పారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే హరీష్ రావు గతంలో పని చేశారని, కేసీఆర్ డైరెక్షన్‌లోనే అవినీతి జరిగిందన్నారు. నిజాం కట్టిన పోచారం ప్రాజెక్టుపై నుంచి వరద పోయినా నిటారుగా నిలబడిందని, కాళేశ్వరం కట్టి ఐదేళ్లు కాకుండానే కూలిపోయిందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును ఇతర దేశాల్లో కడితే చర్యలు అత్యంత తీవ్రంగా ఉండేవని, లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన వాళ్లను ఏం చేయాలని అనిల్‌రెడ్డి ప్రశ్నించారు.

## జూబ్లీహిల్స్ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

- **ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్ల సమాచారం**
- **సెప్టెంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదల**

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సన్నాహకాలు మొదలయ్యాయి. ఇటీవల ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఇందులో పురుష ఓటర్లు 2,04,288 మంది, మహిళా ఓటర్లు 1,88,356 మంది కాగా, మూడవ లింగానికి చెందిన వారు 25 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 139 లొకేషన్లలో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు కోసం సెప్టెంబర్ 17 వరకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25లోపు ఫిర్యాదులు, అర్జీల పరిష్కారం పూర్తిచేయనున్నారు. అనంతరం సెప్టెంబర్ 30, 2025న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా ఈ ఓటర్ల జాబితా అత్యంత కీలకంగా భావిస్తున్నారు.




## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

- **వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు**
- **తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా**

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# కేసీఆర్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు ప్రభుత్వం కుట్ర

- **కేసీఆర్ నిప్పులా బయటకు వస్తారు: పద్మా దేవేందర్ రెడ్డి**
- **ఘోష్ కమిటీ నివేదిక చెత్తబుట్టలోదేనన్న మాటే నిజమైందని వ్యాఖ్య**
- **క్రమశిక్షణ ఉల్లంఘన వల్లే కవితపై సస్పెన్షన్ వేటు అన్న పద్మ**

హైదరాబాద్, ప్రజాస్వరం



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఘోష్ కమిటీ నివేదిక ఆధారంగా కేసీఆర్, హరీశ్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేయడంతో న్యాయమే గెలిచిందని ఆమె అన్నారు. మెదక్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఘోష్ కమిటీ నివేదికలో పసలేదని, అది కాంగ్రెస్ పార్టీ ఆలోచనలకు అనుగుణంగా ఉందని న్యాయస్థానమే తేల్చి చెప్పిందని పద్మా దేవేందర్ రెడ్డి గుర్తుచేశారు. "తెలంగాణ ప్రజల కోసం ఒక యజ్ఞంలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్, భవిష్యత్తులో ఎన్ని కుట్రలు జరిగినా, సీబీఐ విచారణ వేసినా నిప్పులా బయటకు వస్తారు. కాంగ్రెస్ కుట్రలను తప్పకుండా ఛేదిస్తారు" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అనుమతులు ఉన్నాయని, వాటిని కేసీఆర్, హరీశ్ రావు కమిటీ ముందు ఉంచి తమ వాదనలు వినిపించారని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై కూడా పద్మా దేవేందర్ రెడ్డి స్పందించారు. పార్టీ అంతర్గత విషయాలను బహిరంగ లేఖ ద్వారా వెల్లడించడం క్రమశిక్షణా రాహిత్యమేనని అన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందునే, సొంత బిడ్డ అని కూడా చూడకుండా కేసీఆర్ కవితపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారని ఆమె పేర్కొన్నారు. "పార్టీలో క్రమశిక్షణ తప్పితే ఎవరికైనా చర్యలు తప్పవని కేసీఆర్ స్పష్టమైన సందేశం పంపారు. ఈ నిర్ణయాన్ని మేమంతా స్వాగతిస్తున్నాం" అని ఆమె వివరించారు. కేసీఆర్ లక్ష్య సాధనకు పార్టీ శ్రేణులంతా అండగా నిలుస్తామని ఆమె స్పష్టం చేశారు.




## హిమాచల్‌లో జుకో క్లౌడ్ బరస్ట్

హిమాచల్ ప్రదేశ, ప్రజాస్వరం

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం తుడిచి పెట్టుకుపోతుంది.. రాబోయే రోజుల్లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం మనుగడనే ప్రశ్నర్థకంగా విధ్వంసం జరుగుతుంది. అవును.. ఇప్పుడు అక్కడ పడుతున్న వర్షాలు, ప్రకృతి విధ్వంసం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని కోలుకోలేని దెబ్బ కొడుతున్నాయి. 2025, జూన్ 19వ తేదీ నుంచి ఆగస్ట్ 31వ తేదీ వరకు అక్కడి ప్రకృతి ప్రళయం రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తుంది. 70 రోజుల్లోనే 45 క్లౌడ్ బరస్ట్ లు కుండపోత వర్షాలకు కారణం అయ్యాయి. అంతేనా 91 ఆకస్మిక వరదలు ఊర్లకు ఊర్లను ముంచేశాయి.. 105 ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడి పెను విధ్వంసాన్ని సృష్టించాయి. దింతో హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం మొత్తం రాష్ట్రాన్ని విపత్తు బాధిత ప్రాంతంగా ప్రకటించింది. కొద్దిరోజులుగా కురిసిన వర్షాల వల్ల రాష్ట్రంలో రూ.3వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు అసెంబ్లీలో ఈ విధంగా ప్రకటన చేశారు. సమాచారం ప్రకారం, వర్షాలు, వరదలు మొదలైనప్పటి నుండి అంటే జూన్ 19 నుండి ఇప్పటివరకు 161 మంది చనిపోగా, మరో 40 మంది ఆచూకీ లేకుండా పోయింది. ఈ విపత్తులో క్లౌడ్ బస్ట్స్, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం జరిగాయి. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, వంతెనలు, వాటర్, విద్యుత్ సప్లయ్ సిస్టం తీవ్రంగా దెబ్బతిన్నాయి. వర్షాలు, వరదల వల్ల చంబా, మండి, కులు, సిమ్లా, కాంగ్రా, కిన్నౌర్ జిల్లాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. ఈ ప్రాంతాలలో సహాయక చర్యలకు ఆటంకాలు కూడా ఏర్పడుతున్నాయి. చంబాలోని భర్మౌర్ సబ్‌డివిజన్‌లో మణిమహేష్ యాత్ర సమయంలో 16 మంది భక్తులు చనిపోయారు. వారిలో నలుగురి మృతదేహాలు ఇంకా చిక్కుకునే ఉన్నాయి. భారీ వర్షాల కారణంగా మృతదేహాలను బయటకు తీయడం కష్టంగా మారుతుందన్నారు. ప్రతిపక్ష నేత జై రామ్ ఠాకూర్ భర్మౌర్‌లో ఇంకా 500 మందికి పైగా చిక్కుకుపోయారని, వారిని రక్షించడానికి రోడ్లను వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి శాంత కుమార్ కూడా ప్రధానిని కలిసి రూ.20వేల కోట్ల ప్రత్యేక సహాయ ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ రాసిన లేఖ తనకు కూడా అందిందని ముఖ్యమంత్రి అన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

హైదరాబాద్, ప్రజాస్వరం

తెలంగాణను భారీ వరదలు ముంచెత్తాయి. గత కొద్ది రోజుల నుంచి భారీ వర్షాలు పడుతుండటంతో పాటు క్లైడ్ బరస్ట్ జరగడంతో కొన్ని జిల్లాల్లో నీరు నిలిచిపోయింది. అనేక ప్రాంతాలు నీట మునిగిపోయాయి. ప్రధానంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. వరద నీరు ఇంకా తొలిగిపోలేదు. ఇంకా కొన్ని ప్రాంతాలు నీటిలోనే నానుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వరద నీరు తొలిగిపోలేదు. కొద్దిగా శాంతించిన చోట ఇళ్లలో బురద పేరుకుపోయింది. దీంతో వ్యాధుల వ్యాప్తి జరిగే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. కలుషిత నీరు తాగడంతో పాటు దోమల కారణంగా అనేక రకాలైన వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని వైద్య నిపుణులు చెబుతన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు మరియు వరదలు తెలంగాణను అతలాకుతలం చేశాయి. నదులు, వాగులు, కాల్వలు ఉప్పొంగాయి. రైల్వే ట్రాక్ లు కూడా కొట్టుకుపోయాయి. పంట పొలాలల్లో ఇసుక మేట వేసింది. ఇళ్లలోకి నీరు చేరి బురదమయంగా మారింది. ఇప్పుడిప్పుడే పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు బయలుదేరిన వారు కొందరయితే మరికొందరు వరద నీటిలోనే ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. మెదక్ జిల్లాలో రెండు రోజుల పాటు అరవై సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని వాతావరణ శాఖ చెప్పింది. ఇళ్లూ, వాగులూ ఏకమయ్యాయి. అయితే ఇప్పుడు వరద తగ్గుముఖం పట్టినా వ్యాధుల ప్రమాదం పొంచి ఉందని ఆందోళన అధికంగా ఉందివరదల తర్వాత ఎక్కడైనా వ్యాధులు సులువుగా సంక్రమిస్తాయి.కలుషిత నీటిని తాగడం వల్ల, దోమల కారణంగా అనేక రకాల వ్యాధులు వస్తాయి. అందులోనూ పశువులు కూడా పెద్ద సంఖ్యలో మరణించడంతో జంతు కళేబరాలనుంచి వచ్చే ఇన్ఫెక్షన్లు కూడా మనుషులకు సోకే ప్రమాదముంది. ప్రజారోగ్యం ఇప్పుడు ప్రమాదంలో పడినట్లయింది. వరద నీరు ఎక్కువ కాలం నిలిచిపోవడం వల్ల దోమల వ్యాప్తితో చికెన్ గున్యా, కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వం వెంటనే వరద బాధిత ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అలాగే రక్షిత మంచినీటిని వరద బాధితులకు కొన్ని రోజుల పాటు అందచేయాలని కోరుతున్నారు. పారిశుద్ధ్యం దెబ్బతినడం, అపరిశుభ్ర వాతావరణంతో రోగాలు సంక్రమించే అవకాశముందని చెబుతున్నారు. ప్రభుత్వం ఈ దిశగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

## తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

తిరుపతి, ప్రజాస్వరం



చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని సుమారు 12గం పాటు మూసివేయనున్నారు. సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం రాత్రి 9.50 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై సెప్టంబర్ 8న సోమవారం వేకువజామున 1.31 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టంబర్ 8న ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహించనున్నారు. కాగా ఉదయం 6 గంటలకు శ్రీవారి దర్శనం భక్తులకు పునః ప్రారంభవుతుంది. సెప్టంబర్ 7న ఆర్జితసేవలు రద్దు చంద్రగ్రహణం కారణంగా సెప్టంబర్ 7వ తేదీ ఆదివారం ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. సెప్టంబర్ 7న తిరుమలలో అన్నప్రసాద వితరణ కేంద్రాలు మూత చంద్రగ్రహణం కారణంగా సెప్టంబర్ 7న ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి తిరుమలలో అన్నప్రసాదాల వితరణ వుండదు. తిరిగి సెప్టంబర్ 8వ తేది ఉదయం 8.30 గంటలకు అన్నప్రసాదాల పంపిణి పున: ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, ఎస్వీ ఉద్యోగుల క్యాంటీన్, శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్2, పీఏసీ2 లలో అన్నప్రసాదాల వితరణ ఉండదు. భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా టీటీడీ అన్నప్రసాదం విభాగం ఆధ్వర్యంలో 30 వేల పులిహోర ప్యాకెట్లను సెప్టెంబర్ 7 సాయంత్రం 4.30 గంటల నుండి పంపిణి చేయనున్నారు. ఇందులో భాగంగా శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న వైభవోత్సవ మండపం, రామ్ భగీచా, పీఏసీ1, సీఆర్వో, ఏఎన్సీ ప్రాంతాల్లోని ఫుడ్ కౌంటర్లు, శ్రీవారి సేవా సదన్ వద్ద భక్తులకు అన్నప్రసాదం ప్యాకెట్లను అందిస్తారు. శ్రీ వారి భక్తులు ఈ విషయాలను గమనించి తమ తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించుకోవాల్సిందిగా కోరడమైనది.

## కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లోని కొత్త యూనిట్

హైదరాబాద్, ప్రజాస్వరం



ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ కీటెక్స్ వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులోని కొత్త యూనిట్‌లో వాణిజ్య ఉత్పత్తిని అధికారికంగా ప్రారంభించింది. ఈ కీలక పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ పారిశ్రామిక ప్రగతిలో ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు.ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని కేటీఆర్ పంచుకున్నారు. ఈ వార్త తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రపంచమంతా కరోనా మహమ్మారితో పోరాడుతున్న క్లిష్ట సమయంలో కీటెక్స్ అధినేత సాబు జాకబ్‌తో జరిపిన వాట్సాప్ చర్చలు తనుకు ఇంకా గుర్తున్నాయన్నారు. కేరళ నుంచి కీటెక్స్‌ను తెలంగాణకు రప్పించడానికి చేసిన ప్రయత్నం అంతా ఇంకా తన కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. కీటెక్స్‌తో వందలాది తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్న తన నమ్మకం వృథా కాలేదన్నారు. వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించడంపై కీటెక్స్ యాజమాన్యానికి, ఉద్యోగులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను అందుకోవాలని ఆకాంక్షించారు.కేసీఆర్ దార్శనికతకు దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్ అయిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిలువుటద్దం అని కేటీఆర్ అన్నారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, కేసీఆర్ నాయకత్వం, అవినీతిరహిత పాలనతోనే కీటెక్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ తెలంగాణకు తరలివచ్చిందని, రాబోయే రోజుల్లో తెలంగాణ ఆర్థిక ప్రగతిలో కీటెక్స్ కీలక పాత్ర పోషిస్తుందన్న ఆశాభావాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు.

# ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవల విస్తరణ

- త్వరలోనే 275 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి
- ఐటీ సంస్థలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు
- టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్
- ఐటీ సంస్థల ప్రతినిధులతో సమావేశం




హైదరాబాద్,ప్రజాస్వరం

ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఐటీ కారిడార్ లో ప్రస్తుతం 200 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తుండగా.. త్వరలోనే మరో 275 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ( టీజీఎస్ఆర్టీసీ), అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్ (టీఎఫ్ఎంసీ) సంయుక్తంగా ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనపై సాఫ్ట్వేర్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాయి. హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్ర క్యాంపస్లో సోమవారం సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఐటీ కారిడార్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఉద్యోగులకు క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఐటీ కంపెనీలకు అద్దెకు బస్సులను ఇచ్చే సదుపాయాన్ని కల్పించామని వెల్లడించారు. ఎలక్ట్రిక్ బస్సులతో పాటు మెట్రో డీలక్స్ బస్సులను అద్దెకు ఇస్తున్నామని, ఐటీ సంస్థలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రైవేట్ వాహనాల వినియోగం వల్ల ఐటీ కారిడార్ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవడం ఒక్కటే ట్రాఫిక్ నివారణకు ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ప్రతి ఐటీ సంస్థ కూడా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించాలని, ఉద్యోగులకు ఆ దిశగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునే ఉద్యోగులకు ప్రోత్సహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో ఐటీ కారిడార్ లో అందిస్తోన్న రవాణా సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సేవల కోసం పలు ఐటీ సంస్థల ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వగా.. వాటిని పరిగణలోకి తీసుకుంటామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోచామ్ సౌతర్న్ సెక్టార్ కో చైర్మన్, వర్చుసా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ఎదుల, టీఎఫ్ఎంసీ ప్రెసిడెంట్ సత్యనారాయణ మదాల, హెచ్ఆర్ హెడ్, టెక్ మహీంద్రా వినయ్ అగర్వాల్, ఆర్టీసీ ఈడీలు ముని శేఖర్, రాజశేఖర్, సిటీఎం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# బుగులోని జాతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- బుగులోని గుట్టలను టూరిజం హబ్ గా చేస్తానన్న ఎమ్మెల్యే
- రూ.160 లక్షలతో మెట్ల మార్గం, రెయిలింగ్, కోనేరు నుండి గుట్టపైకి మంచి నీటి సరఫరా పనులు..

జయశంకర్ భూపాలపల్లి.ప్రజాస్వరం

నమ్మి కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసించే రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు గుట్టల్లో ఉన్న బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర అభివృద్ధి కొరకు అటవీ శాఖ నిధులు రూ.160 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇదివరకే జాతరకు వచ్చే అన్ని రోడ్లకు నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అట్టి పనులు గుత్తేదారు నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమేనన్నారు. పనులు మొత్తం త్వరితగతిన పూర్తి అయ్యేలా చూస్తానన్నారు. రూ.160 లక్షలతో మెట్లను విస్తరించడం, రెండు వైపులా రెయిలింగ్ ఏర్పాటు, భక్తులకు త్రాగునీటి కొరకు కోనేరు నుండి గుట్టపైకి మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని నిధుల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఆ నిధులు కూడా మంజూరు అయితే జాతర లో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంట పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

# కవిత వ్యాఖ్యల వెనుక కాంగ్రెస్ కుట్ర

ముంబై, సెప్టెంబర్ 2, (ప్రజాస్వరం)



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కవిత చేసిన వ్యాఖ్యల వెనుక కాంగ్రెస్ పార్టీ పెద్ద కుట్ర పన్నిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కల్వకుంట్ల కుటుంబాన్ని విడదీసి, బీఆర్ఎస్ పార్టీని బలహీనపరిచేందుకే కాంగ్రెస్ ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆయన విమర్శించారు.కవిత సస్పెన్షన్ అనేది పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు తీసుకున్న నిర్ణయమని పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆమె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందు వల్లే ఈ చర్యలు తప్పలేదని వివరించారు. పార్టీకి నష్టం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. పార్టీలో ఎంతోమంది వస్తుంటారు, పోతుంటారని అన్నారు. కానీ తమకు కేసీఆర్ ఆదేశాలే శిరోధార్యమని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు అభినందనీయం: హన్మంత్ షిండే పార్టీ క్రమశిక్షణ చర్యలను ఉల్లంఘిస్తే సొంత కూతురి పైన కూడా చర్యలు తీసుకోవడానికి వెనకాడని కేసీఆర్ నిర్ణయాలు అభినందనీయమని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. పార్టీ సీనియర్ నేతలపై వ్యాఖ్యలు చేసిన కవితను సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

**కాంగ్రెస్ లో చేర్చుకోము**

ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని, ఆమె అవసరం తమ పార్టీకి ఏమాత్రం లేదని తేల్చి చెప్పారు. కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడం పూర్తిగా ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని, దానితో తమకు సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కవిత చేసిన తాజా వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి సొమ్ము పంపకాల్లో తేడాలు రావడం వల్లే ఇప్పుడు కవిత ఆరోపణలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి బాగోతాన్ని కవిత పూర్తిగా బహిర్గతం చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాజకీయాల్లో ఇవాళ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్త న కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కఠిన చర్యలు తీసుకున్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఆమెను పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలోని కీలక నేతలు హరీశ్ రావు, సంతోష్ రావులపై కవిత బహిరంగంగా విరుచుకుపడిన నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది.అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్, మాజీ రాజ్యసభ సభ్యుడు మేఘా కృష్ణారెడ్డిపై కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రతిష్ఠకు వీరే మచ్చ తెచ్చారని ఆమె ఆరోపించారు. కేసీఆర్ చుట్టూ ఉన్న కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పెద్ద కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారని, వారి వల్లే ఇప్పుడు కేసీఆర్ సీబీఐ విచారణను ఎదుర్కోవాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ఐదేళ్లు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్ రావుకు ఈ విషయంలో ప్రధాన పాత్ర లేదా?" అని కవిత సూటిగా ప్రశ్నించారు. కవిత వ్యాఖ్యలను పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకుంది.

# మా సంస్థపై దుష్ప్రచారంచేస్తే సహించేది లేదు

- ఏపి,ముంబాయిలో మా సంస్థపై వేసిన కేసులో కోర్టులు ఫైల్ స్వీకరించలేదు
- మా సంస్థకు జగిత్యాల పోలీసుల క్లిన్ ఛీట్
- చట్ట బద్ధతను శంకించడం తగదు
- సేవా సంస్థలు ట్రస్ట్ ఆక్ట్ పరిధిలోకి రావనీ ముంబాయి హైకోర్టు వ్యాఖ్య
- మా సంస్థకు లీగల్ డాక్యుమెంట్లున్నాయి
- ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం



జగిత్యాల, ప్రజాస్వరం

; :రెండు తెలుగు రాష్ట్రాల్లో మా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు, భాధితుల పక్షాన న్యాయం కోసం పోరాడితే జిర్ణించుకోలేని కొందరు వ్యక్తులు మా సంస్థపై దుష్ప్రచారం చేయడాన్ని సహించేదిలేదని జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం తేల్చి చెప్పారు.మంగళవారం సంస్థ సభ్యులతో కలిసి జగిత్యాలలో రాష్ట్ర అధ్యక్షులు గంగారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వేయి మంది సభ్యులతో సంస్థ తెలుగు రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ భాధితుల పక్షాన నిలబడుతూనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మా సంస్థపై కొందరు తప్పుడు సమాచారంతో న్యాయస్థానాలకు వెళ్ళితే ఏపీ, ముంబాయి హైకోర్టులు ఫైల్ స్వీకరించలేదని చెప్పారు. గత 9 నెలలనుండి మా సంస్థపై పేక్ అంటూ నిరాధారంగా ఆరోపణలు చేయడమే కాకుండా పోలీసులు, రిజిస్ట్రార్ శాఖ అధికారులకు పిర్యాదులు చేసినప్పటికి జగిత్యాల పట్టణ సర్కిల్ఇన్స్ పెక్టర్ లోతుగా విచారించి మా సంస్థ డాక్యుమెంట్లన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని లెటర్ ద్వారా క్లిన్ చిట్ ఇచ్చిన విషయం తప్పుడు పిర్యాదుదారులకు తెలియకపోవడం విచారకరమన్నారు. సేవా సంస్థలు ట్రస్ట్ ఆక్ట్ పరిధిలోకి రావని ముంబాయి హైకోర్టు వ్యాఖ్యనించిందని గంగారం గుర్తు చేశారు.అన్నీ రకాల డాక్యుమెంట్లు ట్రస్ట్ నిబంధనలకు అనుగుణంగా ఉన్న మాసంస్థ చట్ట బద్ధతను శాంకించడం తగదన్నారు.ప్రజల మధ్యల ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే, అన్యాయం జరిగిన వారి పక్షాన నిలబడి మా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కొందరు మాపై ఆరోపణలు చేయడం వారి వివేకానికే వదిలేస్తున్నామని గంగారం స్పష్టం చేశారు.మాపై దుష్ప్రచారం చేస్తున్న వారు నడుపుతున్న సంస్థపై జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కేసు నడుస్తున్న విషయాన్ని మర్చిపోయి మాపై ఆరోపణలు చేయడాన్ని రెండు తెలుగు రాష్ట్రాలా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆదరణ పొందుతున్న మా సంస్థ భవిష్యత్ లో ఎలాంటి వ్యాఖ్యలు చేసిన న్యాయపరంగా చూసుకుంటామని, మేము లీగల్ గా ఉన్నామని తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి, ద్యాగల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ సంగెపు ముత్తు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, ఫార్మర్ కోర్టు స్టేట్ కన్వీనర్ పాదం కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ గా రజని

జగిత్యాల,ప్రజాస్వరం

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన, విద్యావేత్త దాసరి రజని నియమితులయ్యారు.
రజని ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో నియమించిన అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బిసి సంక్షేమ సంఘానికి కృషి చేస్తా అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి బీసీ సంక్షేమ సంఘం మహిళల అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. రజనీ నియామకం పట్ల

**భారత్ సురక్ష సమితి**

రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సీ ఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,చిట్ల గంగాధర్,సింగం గంగాధర్, నరెందుల శ్రీనివాస్,ఎడమల వెంకట్ రెడ్డి, వేముల దేవరజమ్, వేముల పొచమల్లు, కొత్తకొండ బలాన్నా, బందారి మల్లికార్జున్, వీరన్న ,బొంధుకురి శ్రీనివాస్,బశెట్టి దుబ్బరజం, తదితరులు హర్షం వ్యక్తం చేస్తు రజనిని సన్మానించారు.

# రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం, యువత వీరోచిత పోరాటం

- కాసిం రీజ్వీ రజాకార్ సైన్యం గుండ్రంపల్లి, వీరబైరానపల్లి, పర్కల, గొరాట వంటి గ్రామాలపై దాడి చేసి వందలాది అమాయకులను ఊచకోత కోసింది
- తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద మరణకాండలలో గుండ్రంపల్లి ఒకటిగా నిలిచింది
- గుండ్రంపల్లి అమరవీరులకు మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఘన నివాళ్ళు




హైదరాబాద్ (ప్రజాస్వరం)

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా నల్గొండ జిల్లా గుండ్రంపల్లి గ్రామంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన 300 మందికి పైగా అమరవీరులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు , మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారు నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ నర్సయ్య గౌడ్ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,“రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం, యువత వీరోచిత పోరాటం చేసింది. కాసిం రీజ్వీ రజాకార్ సైన్యం గుండ్రంపల్లి, వీరబైరానపల్లి, పర్కల, గొరాట వంటి గ్రామాలపై దాడి చేసి వందలాది అమాయకులను ఊచకోత కోసింది. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద మరణకాండలలో గుండ్రంపల్లి ఒకటిగా నిలిచింది” అని తెలిపారు.వీరబైరానపల్లి ఘటనలో 200 మంది, గుండ్రంపల్లిలో 350 మందికి పైగా, పర్కలలో 22 మంది (150 మంది గాయాలు), గొరాట గ్రామంలో 200 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తు చేశారు.అలాగే రజాకార్ల నేత ఖాసీం రీజ్వీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక విమానంలో పాకిస్తాన్‌కు పంపడం చరిత్రలో మరక అని వ్యాఖ్యానించారు. “సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జోక్యంతో తెలంగాణ విముక్తి సాధ్యమైంది. అదే రోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినం కూడా ఉండటం యాదృచ్చికం” అని అన్నారు.నల్గొండ జిల్లా రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రబిందువుగా నిలిచిందని గుర్తు చేస్తూ, “ఈ ప్రాంతంలోని పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా గుండ్రంపల్లిలో జాతీయ స్థాయిలో అమర వీరుల స్ఫూర్తి చిహ్నం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అలాగే సెప్టెంబర్ 17ను అధికారికంగా ‘తెలంగాణ విమోచన దినోత్సవం’గా జరపాలి” అని ఆయన స్పష్టం చేశారు.బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత అమర వీరులు ప్రాణత్యాగం చేసిన ఈ నాలుగు ప్రాంతాల్లో అధికారికంగా స్మారక స్థూపాలు నిర్మించి, రాష్ట్ర స్థాయిలో విమోచన దినోత్సవాన్ని జరిపే కట్టుబాటు ఉందని ఈ సందర్భంగా తెలిపారు.



# పంటల డిజిటల్ సర్వేతో పథకాల రూపకల్పన

యాదగిరిగుట్ట, ప్రజాస్వరం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వానాకాలం 2025 సంవత్సరానికి గాను డిజిటల్ పంటల సర్వే గత ఆగష్టు 26 తేదీ నుండి ప్రారంభించారు ఈ సర్వే ద్వారా రైతుల భూములపై పండుతున్న పంటల వివరాలు ,భూమి వివరాలు వంటి డేటాను సేకరిస్తున్నారు.ఈ పంటల వివరాలు సాంకేతిక పద్ధతిలో నమోదు చేయడం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం .ప్రతి ఖాతాదారుడు భూమి పై నాటిన పంటలను కచ్చితంగా నమోదు చేసుకోవాలి.వ్యవసాయ శాఖ డేటా ఆధారంగా ఇతర ప్రభుత్వ పథకాలు, విధానాలు రూపొందించడం , ఆ యొక్క పథకాల అమలులో ఈ డిజిటల్ క్రాప్ సర్వే కీలక పాత్ర పోషిస్తాయి .ఇది ఒక ప్రత్యేక ఆప్ ద్వారా చేయబడుతుంది ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీమతి శాంతి నిర్మల సోమవారం సైదాపూర్ గ్రామంలో నిర్వహింపబడిన డిజిటల్ క్రాఫ్ట్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధారాణి, ఏఈఓ వీరన్ కుమార్ పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999